సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, చిత్రంలో వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

విపక్షాల మాట నమ్మితే నట్టేట మునుగుడే..

- సాగుకు మూడు గంటల కరెంటుతో దొయ్య పారుతదా?
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి
- రూ. 25 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

శాయంపేట, అక్టోబర్ 1: 'తెలంగాణలో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుంటే.. ఒక నాయకుడు సాగుకు మూడు గంటలు చాలు అని మాట్లాడుతున్నాడు. అతడి మైండ్ కరాబై మ్లాడుతున్నాడేమో అర్థం కావడం లేదు. మూడు గంటలకు కనీసం దొయ్య పారు తదా. విపక్షాల మాట నమ్మితే నట్టేడ మునుగుడే' అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ. 25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గోలి మాధురి-మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ కేంద్రంలో గద్దెనిక్కిందే తప్ప పట్టించుకోలేద న్నారు. తెలంగాణ సర్కారు గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని, ప్రతి గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణాలతో కళకళలాడుతున్నాయన్నారు. కొప్పుల ప్రజల కోరిక మేరకు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మూలతాళ్ల వరకు రోడ్డు అభివృద్ధికి రూ. 13 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వరి కోతలు పూర్తి కాగానే కొప్పుల నుంచి మూల తాళ్ల వరకు బీటీ, బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారం భించాలని అధికారులను ఆదేశించారు. రూ. 10 కోట్లతో చలివాగు కాల్వల అభివృద్ధి చేపట్టామ న్నారు. చెన్నాపూర్ నుంచి డబుల్‌రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. శాయంపేట రోడ్డు విస్త రణ పనులు పూర్తయ్యాయన్నారు. జడ్పీ చైర్‌ప ర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ శాయంపేట మండలం గతంలో ఎలా ఉందో? ఇప్పుడు ఎలా ఉందో? ఆలోచించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎం అవుతు న్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

ప్రారంభించిన పనులు ఇవే..

పెద్దకోడెపాక నుంచి బీటీరోడ్డు, రూ. 2 కోట్లతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం, రూ. 13 కోట్ల అంచనా వ్యయంతో కొప్పుల నుంచి పరకాల మూలతాళ్ల వరకు నిర్మించే బీటీరోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనుల శిలాఫల కాన్ని ఆవిష్కరించారు. నూర్జహాన్‌పల్లి నుంచి వసంతాపూర్ వరకు బీటీ రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. కాట్రపల్లి నుంచిరాజుపల్లి వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. హస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు నూతన బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు నుంచి శాయంపేట వరకు డబుల్‌రోడ్డు, శాయంపేటలో రూ. 49 లక్షలతో సెంట్రల్ పనులు ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, పీఏసీఎస్ చైర్మన్ శరత్,సర్పంచ్‌లు అబ్బు ప్రకాశ్‌రెడ్డి, గోలి మాధురి మహేందర్‌రెడ్డి, ప్రసాంద్, మాజీబాయి, ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాశ్, వావిలాల వేణు, మేకల శ్రీనివాస్, మాచర్ల మంగమ్మ, బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో అమంచ కృష్ణమూర్తి, పీఆర్ డీఈ లింగారెడ్డి, విద్యుత్ డీఈఈ సామ్యానాయక్, ఏడీఈ దేవేందర్‌నాయక్, ఏఈ రాజ్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ పరిసరాల్లో శ్రమదానం

ఖిలావరంగల్, అక్టోబర్ 1: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎల్లమ్మబజార్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఆదివారం వరంగల్ రైల్వేస్టేషన్ పరిసరాల్లో శ్రమదానం చేశారు. రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం మేరీ మిట్టి, మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ దండాపంతుల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు దండా పంతుల రాధారాణి, టీచర్లు మంజల, అభినయ్, జిలాని, ప్రసాద్ పాల్గొన్నారు.

వరంగల్ రైల్వేస్టేషన్ వద్ద శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

నన్నపునేని సమక్షంలో బర్త్‌డే వేడుకలు

కరీమాబాద్, అక్టోబర్ 1: గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ-1 చైర్మన్, దసరా ఉత్సవ కమిటీ కోశాధికారి మండ వెంకన్నగౌడ్ జన్మదిన వేడుకలను శనివారం రాత్రి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వెంకన్నకు తినిపించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి కుమార స్వామి, నాయకులు నాగపురి బలరాం, బోరిగం నాగరాజు పాల్గొన్నారు.

వెంకన్నకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- ప్రతిపక్షాలకు ఎలాంటి రోల్ లేదు
- నాడు పరిహారం అందించనోళ్లు మాట్లాడడం హాస్యాస్పదం
- 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నాం
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- రైతులకు పరిహారం చెక్కుల పంపిణీ

నర్సంపేట రూరల్, అక్టోబర్ 1: ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హితవు పలికారు. మండలంలోని లక్నేపల్లి రైతు వేదికలో క్లస్టర్ పరి ధిలోని రామవరం, లక్నేపల్లి, కమ్మపల్లి, దాసరి పల్లి, మదిర గ్రామాలకు చెందిన 1248 మంది రైతులకు పంట నష్టపరిహారం కింద రూ. 1.25 కోట్ల విలువైన చెక్కులను ఆదివారం పెద్ది ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రతిపక్షాలకు ఎలాంటి రోల్ లేదన్నారు. తాను జీవితాంతం నియోజకవర్గంలోని రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తానన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా ప్రభుత్వం రూ. 51 కోట్ల పంట నష్టపరి హారం ప్రకటిస్తే.. అందులో రూ. 42 కోట్ల పరి హారం నియోజకవర్గ రైతులకే రావడం సంతో షంగా ఉందన్నారు. నాటి ప్రభుత్వాల హయాంలో నష్టపరిహారం అందిస్తామని రైతు లకు చెప్పి వెళ్లిన నేతల అడ్రస్ నేటికీ లేకుండాపో యిందని విమర్శించారు. చిల్లరగా ధర్నాలు, అధి కారులపై దాడులు చేయడం సరికాదని సూచిం చారు. టార్పాలిన్ నుంచి మొదలుకొని హార్వేస్టర్ వరకూ 50 శాతం సబ్సిడీపై రూ. 75 కోట్ల వ్యవ సాయ యాంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ తోట శ్రీనివాస రావు, ఏవో కృష్ణకుమార్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కొడారి రవన్న, ఏఈవోలు మెండు అశోక్, భరత్, నవీన్, సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సిం హరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ జయ పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

అన్నదాతకు అండగా సీఎం కేసీఆర్

దుగ్గొండి: రైతు కష్టం తెలిసిన సీఎం కేసీఆర్ అన్నదాతకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. లక్ష్మీపురం క్లస్టర్ పరి ధిలోని రైతులకు ప్రజాప్రతినిధులు, అధికారు లతో కలిసి ఆయన పరిహారం చెక్కులు అందజే శారు. అకాల వర్షాలకు పంట దెబ్బతింటే పరి హారం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందనన్నారు. మండలవ్యాప్తంగా 10,294 ఎకరాల్లో పంటనష్టం జరుగగా, రూ. 11 కోట్ల పరిహారం అందజేశామన్నారు. అవసరమున్న రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీని వాస్, ఏడీఏ తోట శ్రీనివాస్ రావు, ఎంపీపీ కాట్ల కోమలాభ ద్రయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీ నర్ తోకల నర్సింహారెడ్డి, బీఆర్ ఎస్ ఎన్నారై ప్రతినిధి రాజ్‌కు మార్, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఏవో దయాకర్, పీఏ సీఎస్ చైర్మన్లు ఊరటి మహిపాల్‌రెడ్డి, ఏఈవోలు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతు కన్నీరు తుడుస్తుంటే రాజకీయాలా?

చెన్నారావుపేట: వడగండ్ల వానతో పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి, వారి కన్నీళ్లు తుడుస్తుంటే రాజకీ యాలు చేస్తారా అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. ఉప్పరపల్లి క్లస్టర్ పరిధిలోని 1200 మంది రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. రైతుల విషయంలో రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అలాగే, 30 కుటుంబాలు ఉన్న బాల్‌నాయక్‌తండాకు బీటీరోడ్డు కోసం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణా రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, కార్య కర్తలు, రైతులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- 'దళితబంధు' దేశానికి ఆదర్శం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- దళితుల అభ్యున్నతి కోసమే పథకం
- వరంగల్ ఎంపీ దయాకర్

దామెర, అక్టోబర్ 1:సీఎం కేసీఆర్ దళితుల ఆత్మబంధువు అని, దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం నిర్వ హించిన నియోజకవర్గస్థాయి దళితబంధు లబ్ధిదా రుల అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నా రన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ దయా కర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీపీలు కాగితాల శంకర్, మచ్చ అన సూర్య, మార్క సుమలత, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనితారామకృష్ణ, జడ్పీటీసీలు కల్పన, సుదర్శన్‌రెడ్డి, మొగిలి, ధర్మారావు, సుమ లత, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి సురేశ్, ఎంపీడీవోలు కాసర్ల రవీందర్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

రైతు సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్రంలో వ్యవసాయ భూములకు మంచి డిమాండ్
- అన్నదాతలను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వాలు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కాశీబుగ్గ, అక్టోబర్ 1: సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని, 24 గంటల విద్యుత్‌తోపాటు కాళేశ్వరం జలా లను పూర్తిస్థాయిలో అందిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ ఎనుమా ముల వ్యవసాయ మార్కెట్‌లోని ఆపరాల యార్డులో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వజ్రోత్సవ ముగింపు వేడు కలను అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన కళాకారులకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. అనం తరం ఎర్రబెల్లి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులతో రాష్ట్రంలో వ్యవసాయ భూములకు మంచి డిమాండ్ ఉంద న్నారు. గత ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేస్తే.. సీఎం కేసీఆర్ వారి అభ్యు న్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. చాంబర్ సేవలు మరువలేమన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ చాంబర్ సభ్యుల విరాళాలతో వరంగల్‌లో కాకతీయ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ వరంగల్ గడ్డపై వర్తక సంఘంగా మొదలై చాంబర్ ఆఫ్ కామర్స్‌గా అవతరించిందన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ రైతు బాగుం టేనే దేశం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరి కొండ మధుసూదనాచారి, వరంగల్ ఎంపీ పసునూటి దయాకర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జేడీఎం ఎన్నారపు మల్లేశం, డీడీఎం అజ్మీరా రాజునాయక్, మార్కెట్ కార్యదర్శి బరుపాటి వెంకటేశ్ రాహుల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్, చాంబర్ మాజీ అధ్యక్షుడు దిడ్డి కుమారస్వామి, చాంబర్ కార్యకవర్గ సభ్యులు, వివిధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, అడ్డి, ఖరీదు వ్యాపారులు పాల్గొన్నారు.

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దయాకర్‌రావు, బండా ప్రకాశ్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన గాజుల వినయ్ కుమార్, తండ్రి: రాజయ్య, వయస్సు: 40 సం.లు, నివాసం: 16-3-51, శాంతి నగర్, ఖిలావరంగల్ మండలం మరియు వరంగల్ జిల్లా వాస్తవ్యులు గారు వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం, శాంతినగర్‌లోని గల GWMC మున్సిపాల్ ఇంటి నెం. 16-3-87/1, విస్తీర్ణం: 114 చ.గజలలో కట్టబడిన RCC భవన విస్తీర్ణం: 540.51 చ.ఫీట్లు కొనుగోలు చేయుటకు గాను ఆకుల నాగలక్ష్మి, భర్త: మురారి, నివాసం: 30-7-11 మడికొండ, కాజీపేట మండలం మరియు హనుమకొండ జిల్లా వాస్తవ్యులు గారితో గృహ విక్రయ ఒప్పందం ఏర్పరుచుకొని కొంత సొమ్ము ఇవ్వడం జరిగింది. కావున ఇందు షెడ్యూలు గల ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు మరియు క్లెములు ఉన్నచో తగిన సాక్షాధారములతో (7) ఏడు దినములలోపు ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు తెలుపగలరు. లేని యెడల ఇందు షెడ్యూలు గల ఆస్తిపై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు మరియు క్లెములు లేవని భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు:- వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం మరియు శాంతినగర్‌లో గల GWMC ఇంటి నెం. 16-3-87/1, విస్తీర్ణం: 114 చ.గజాలలో కట్టబడిన RCC నివాస భవన విస్తీర్ణము: 540.51 చ.ఫీట్లు గల గృహము ఈ దిగువ హద్దులలో కలదు. తూర్పు: ఇంటి నెం. 16-3-87/A, సమ్మయ్య, పడమర: ఇంటి నెం. 16-3-87/2, A. కుమారస్వామి, ఉత్తరం: ఇతరుల స్థలం (Land of Others), దక్షిణం: 18 ft. C.C. Road.

ఇట్లు: **మాచెర్ల మేఘనాథ్**, న్యాయవాది,
ఇ.నెం. 18-4-4/1, ఉర్సు చమన్, కరీమాబాద్,
వరంగల్. సెల్: 9704028324.